# ప్రజా సంక్షేమంలో బీఆర్ఎస్ దేశానికే ఆదర్శం

- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- వివిధ పార్టీల నుంచి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- గూడెం మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్న మంత్రి
- కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు
- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించండి



ఇస్నాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పక్కన పటాన్‌చెరు అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

పటాన్‌చెరు, నవంబర 16: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ ప్రచార సభకు మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్నాపూర్ మాజీసర్పంచ్ ఎల్లకొండ మల్లారెడ్డి, చిట్కుల్ మాజీ సర్పంచ్ చిన్న రాములుయాదవ్, వార్డుసభ్యులు జనార్దన్‌రెడ్డి, నారాయణదాస్, ఉర్ల గోపాల్, జాన్‌వేస్లి, సంపత్‌కుమార్‌రెడ్డి, నర్సింగ్‌యాదవ్, అహ్మద్, నర్సింగ్, రాహుల్‌రెడ్డి,బొల్లారం ఆనంద్ కృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ప్రాంతం తెలంగాణ అన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో ఉంచిన ఘనత బీఆర్ఎస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరువుతాండవిస్తుందన్నారు. కాంగ్రెస్ అంటే నాటకం, కేసీఆర్ అంటే నమ్మకం అని గుర్తించాలన్నారు. స్థానిక పరిశ్రమలు కరెంటు లేక ఒకప్పుడు వారంలో మూడు రోజులు బంద్ ఉండేవని గుర్తు చేశారు. ఇప్పుడు 24గంటలు కరెంట్ ఇస్తున్నామన్నారు. దేబీజేపీ, కాంగ్రెస్ నాయకుల అబద్ధాలు నమ్మవద్దని సూచించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రజల మనిషి అన్నారు. పని చేసే ఎమ్మెల్యేకు తప్పక ఓటేసి గెలిపించాలన్నారు.

### కారుగుర్తుకు ఓటేసి గెలిపించండి: గూడెం

కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో తొమ్మిదిన్నర ఏండ్లు మీ సేవలో ఉన్నానని చెప్పారు కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ శాసనమండలి చైర్మన్ భూపాల్‌రెడ్డి, సఫానదేవ్, శంకర్‌యాదవ్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, ఎంపీపీ సుష్మాశ్రీవేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఆత్మకమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, యాదగిరియాదవ్, శ్రీశైలంయాదవ్, ఉపేందర్, క్రిష్ణయాదవ్, సుదీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మెదక్, సంగారెడ్డి నేతలు

## కాంగ్రెస్‌లో కల్లోలం.. బీజేపీ ఆగమాగం

- సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్, బీజేపీకి గట్టి షాక్
- పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరిక
- బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, శ్రీకాంత్‌గౌడ్ సైతం గులాబీ గూటికి
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక
- ఫలించిన మంత్రి హరీశ్‌రావు వ్యూహం

సంగారెడ్డి నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల వేళ సంగారెడ్డి జిల్లాలో ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలకు గట్టి షాక్‌లు తగులుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సీనియర్ నాయకులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ఎన్నికల వ్యూహాలు ఫలిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి హరీశ్‌రావు రాజకీయ ఎత్తుగడలకు ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు చిత్తవుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీల ముఖ్యనేతలను మంత్రి హరీశ్‌రావు వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ వైపు తిప్పకుంటున్నారు. మంత్రి చొరవ ఫలితంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ సొంత పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం నర్సాపూర్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో గాలి అనిల్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బీజేపీ రాష్ట్ర నాయకుడు, సంగారెడ్డి నియోజకవర్గ నేత రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే గురువారం నర్సాపూర్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బీజేపీ రాష్ట్ర నాయకుడు, పటాన్‌చెరు నేత గడీల శ్రీకాంత్ బీజేపీకి రాజీనామా చేసి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఒకేరోజు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ముగ్గురు కీలక నేతలు బీఆర్ఎస్‌లో చేరారు.



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మెదక్, సంగారెడ్డి నేతలు

## అనిల్‌కుమార్‌తో బీఆర్ఎస్‌కు మరింత బలం

**ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు**

అమీన్‌పూర్, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గాలి అనిల్‌కుమార్‌ను గురువారం అమీన్‌పూర్‌లోని ఆయన స్వగృహంలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమంలో గాలి అనిల్‌కుమార్ పాత్ర అత్యంత కీలకమని వారు తెలిపారు. అనిల్‌కుమార్ రాకతో బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో అనిల్‌కుమార్‌ను కలిసిన ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లో నయా జోష్

- దేశ్‌పాండే ఇంటికొచ్చి సీఎం దగ్గరకు తీసుకెళ్లిన మంత్రి హరీశ్‌రావు
- దేశ్‌పాండే అనుచరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గత ఎన్నికల్లో ఓడినా ప్రజల్లో ఉన్న వ్యక్తి చింతా ప్రభాకర్
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే అనుచరులు

కొండాపూర్, నవంబర్ 16: బీఆర్ఎస్‌లో రోజురోజుకూ నయా జోష్ కనిపిస్తుంది. కొండాపూర్ మండలంలో ప్రతిరోజూ కాంగ్రెస్, బీజేపీల నుంచి వందలాది మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా చేరుతున్నారు. గురువారం ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో దేశ్‌పాండే ఫాంహౌస్‌కు చేరుకున్నారు. హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో చేరేందుకు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండేను తన వాహనంలో ఎక్కించుకున్నారు. అలాగే అతడి అనుచరులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. దీంతో కొండాపూర్ మండలంలో బీఆర్ఎస్ జోష్ పెరిగింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో జరుగుతన్న అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరడం చాలా సంతోషకరమన్నారు. ప్రజలకు అందుబాటులు ఉండని వ్యక్తికి ఎందుకు ఓటేయ్యాలని ప్రజలకు గుర్తు చేశారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

### బీజేపీకి భారీ షాక్

సంగారెడ్డి నియోజకవర్గంలో బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జిగా ఉండి బీజేపీ ఎమ్మెల్యే రేస్‌లో ఉన్న రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే బీఆర్ఎస్‌లో చేరారు. దేశ్‌పాండే అనుచరులు మరో రెండువేల మంది నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో బీజేపీ కోసం ఎంతగానో పని చేశమని, ఎంతో కష్టపడి పనిచేసినా తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సంగారెడ్డిలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు.


### చింతా ప్రభాకర్ ప్రజల మనిషి

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాడని, ఆయన గత ఎన్నికల్లో ఓడినా ప్రజలకు సేవ చేశారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని సంగారెడ్డి ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించాలని సూచించారు. ఎలాంటి పనులు కావాలన్నా చింతా ప్రభాకర్ పట్టుపట్టి ఆ పనులను చేసి ప్రజలకు అందించిన నాయకుడని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, మండల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, శివలీలాజగదీశ్వర్, పద్మావతీపాండురంగం, పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, లక్ష్మీరాంచందర్, రుకుమ్దీన్, రాందాస్, మ్యాకం విఠల్, మల్లాగౌడ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వండి

- సీపీఎం నేతలను కోరిన మంత్రి హరీశ్‌రావు
- సానుకూలంగా స్పందించిన నేతలు

సంగారెడ్డి నవంబర్ 16(నమస్తేతెలంగాణ): ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలను మంత్రి హరీశ్‌రావు కోరారు. గురువారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డిలోని సీపీఎం కార్యాలయాన్ని సందర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములుతోపాటు సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు, మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం, సీపీఎం జిల్లా నాయకులు బీరం మల్లేశం, రాజయ్య, మాణిక్యం మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలికారు. సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులతో మంత్రి హరీశ్‌రావు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా సీపీ ఎం నేతలను కోరారు. ఉమ్మడి జిల్లాలో పటాన్‌చెరు నియోజకవర్గంలో మాత్రమే సీపీఎం పోటీ లో ఉన్నదని, మిగితా తొమ్మిది నియోజకవర్గాల్లో సీపీఎం బరిలో లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల పక్షాన ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో పటాన్‌చెరు మినహా మిగితా తొమ్మిది నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు సహకరించాలన్నారు. ఈ సందర్భగా సీపీఎం నాయకులు మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు విషయమై సీపీఎం నాయకులు సానుకూలంగా స్పందించారు. సీపీఎం జిల్లా కార్యాలయాన్ని సందర్శించిన వారిలో సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మామిళ్ల రాజేందర్, పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి తదితరులు ఉన్నారు.



సంగారెడ్డిలో ఉమ్మడి జిల్లా సీపీఎం నేతలతో మాట్లాడుతున్న ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు